సీతారాం ఏచూరికి ఘన నివాళి



నివాళులర్పిస్తున్న వల్లభనేని ప్రసాద్ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, మాజీ ఎంపీ సీతారాం ఏచూరి మృతి తీరని లోటు అని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ అన్నారు. సుందరయ్య విజ్ఞానకేంద్రంలో శనివారం సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పరిరక్షణ 2016ను పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం కోసం ఆయన చేసిన కృషి మరువలేమన్నారు. కార్యక్రమంలో నాయకులు కాటమోని వెంకటేశ్‌గౌడ్, పి.వెంకన్న, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన



డ్రగ్స్ నిర్మూలనపై నాటిక వేసిన సంస్కృతిక బృందం

అంబర్‌పేట: బాపునగర్‌లోని ప్రగతి విద్యానికేతన్‌లో మారన్న సంస్కృతిక బృందం ఆధ్వర్యంలో డ్రగ్స్‌తో కలిగే అనర్థాలను పాటలు, నాటక రూపంలో శనివారం విద్యార్థులకు వివరించారు. యువత డ్రగ్స్ బారిన పడితే భవిష్యత్ ఎలా దుర్భరంగా మారుతుందో కళ్లకు కట్టినట్లు చూపించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మధుసూధన్, అడ్మిన్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు



పుష్పగుచ్ఛం అందిస్తున్న అంజిరెడ్డి

ముషీరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను ముషీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లవెల్లి అంజిరెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పోస్టర్ ఆవిష్కరణ



ముషీరాబాద్: ఏఐసీసీ ఫిషర్‌మెన్ సెల్ కార్యదర్శి బిజ్జి శత్రు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు అభినందనలు తెలియజేస్తూ రూపొందించిన పోస్టర్‌ను మహేశ్‌కుమార్‌గౌడ్ శనివారం ఆవిష్కరించారు. ఆయన సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లోనూ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

'రాగి వీరాచారిది అసత్య ప్రచారం'

చిక్కడపల్లి: ముందస్తు బెయిల్ రాకపోవడంతోనే రాగి వీరాచారి తమతో పాటు పోలీసులపై అసత్యప్రచారం చేస్తున్నారని దైవసేవకుడు, హెబ్రోను సంస్థ ప్రతినిధి వై.జాన్‌సుబ్బారెడ్డి ఆరోపించారు. గోల్కొండ క్రాస్‌రోడ్డులోని హెబ్రోన్ చర్చి ప్రాంగణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల చర్చిలో ప్రార్థనలు చేసేందుకు వచ్చిన సైదులుపై వీరాచారి అనుచరులు దాడిచేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. దైవ సేవకుడు జోసెఫ్ కురియన్ మాట్లాడుతూ ప్రస్తుతం తామంతా ఐక్యంగా ఉన్నామన్నారు. సంస్థ ప్రతినిధులు రూబెన్ ఫ్రాన్సిస్, శ్యాముల్ జకరయ్య మాట్లాడుతూ నేర చరిత్ర గల వ్యక్తులకు చర్చి నిర్వహణలో స్థానం లేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ట్రస్ట్, సొసైటీల మధ్య బేధాభిప్రాయాలు గతంలో ఉండేవని, ప్రస్తుతం వాటిని వీడి కలసి పనిచేస్తున్నామన్నారు. చర్చిలో ప్రశాంతంగా ప్రార్థనలు చేసుకునేందుకు గేట్లు కూడా ఎప్పుడూ తెరచుకుని ఉంటాయన్నారు. కార్యక్రమంలో బ్రదర్స్ ఏసుపాదం, పీటర్‌రాయ్, అబ్రహం, అశోక్‌కుమార్, డేవిడ్ మల్లపల్లి, రూబెన్ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవాలు వెల్లడించాలి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: గోల్కొండ చౌరస్తాలోని హెబ్రోన్ చర్చిలో జరుగుతున్న వాస్తవాలను బట్టబయలు చేయాలని క్రైస్తవ ధర్మప్రచార పరిరక్షణ సమితి అధ్యక్షుడు జెరుషలేం మత్తయ్య డిమాండ్ చేశారు. చిక్కడపల్లిలో శనివారం అయన మాట్లాడారు. కొన్నేళ్లుగా సొసైటీ ఆధ్వర్యంలో సజావుగా చర్చి కార్యకలాపాలు, ప్రార్థనలు కొనసాగుతున్నాయని, అయితే కొందరు ప్రముఖులు చర్చి కార్యకలాపాల్లోకి వెళ్లి అలజడి సృష్టిస్తున్నారని, అసలు విషయాలను క్రైస్తవ సోదరులకు తెలియజేయాలని ప్రభుత్వాన్ని, పోలీసులను ఆయన కోరారు. అందరం ఐక్యం అయ్యామని చెప్పడాన్ని మెజార్టీ హెబ్రోన్ చర్చి విశ్వాసులు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు.

న్యూరాలజీ విద్యార్థికి బంగారు పతకం



కాచిగూడ: గాంధీ వైద్య కళాశాల న్యూరాలజీ (డీఎం) సూపర్ స్పెషాలిటీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి దినేశ్ కుమార్‌కు బంగారు పతకం ప్రదానం చేశారు. గాంధీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ ఉప కమిషనర్ డాక్టర్ దొంతి గాంధీ చేతుల మీదుగా బంగారు పతకం, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కాచిగూడలో దినేశ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు.

గణపయ్యా.. దీవించయ్యా..

ముషీరాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా గణేశ్ నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. గణపయ్యా.. దీవించయ్యా.. అంటూ పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు శనివారం మండపాలను సందర్శించారు. గణనాథుడికి పూజలు చేసి అన్నదానాలను ప్రారంభించారు. అలాగే పలు ప్రాంతాల్లో డప్పు చప్పుళ్లు, యువతీ, యువకుల నృత్యాల నడుమ లంబోధరుడిని నిమజ్జనాలను తరలించారు.

– ముషీరాబాద్, అంబర్‌పేట్ జోన్ల బృందం



బాగ్‌లింగంపల్లి జై గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం సోదరుడు కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, నిర్వాహకులు



కుద్బిగూడ టెంపుల్‌లో కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ తదితరులు



శివాజీనగర్‌లో ఈఎస్‌వీసీ చంద్రశేఖర్ తదితరులు



నందనవనం కాలనీ పూజల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు



బాగ్‌లింగంపల్లిలో అన్నదానంలో కార్పొరేటర్ కే రవిచారి..



అంబర్‌పేట కుమార్‌బస్తీలో బజ్‌రంగ్‌బళి ఫ్రెండ్స్ అసోసియేషన్ పూజలు



పాలమూరు బస్తీలో పూజల్లో గుండగోని భరత్‌గౌడ్ తదితరులు



బాగ్‌లింగంపల్లిలోని ఎల్‌ఐజీలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు



అంబర్‌పేటలో మహిళల పూజలు..



అడిక్‌మెట్ డివిజన్ అచ్యుత్ రెడ్డి మార్గ్‌లో..



పూజలో కార్పొరేటర్ అమృత..



బాపూజీనగర్‌లో యువకులు, చిన్నారులు..



పూజల్లో ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్ దంపతులు తదితరులు



న్యూనల్లకుంటలో బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు..



గణేశ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



కాచిగూడ జీవీఆర్ కరాటే అకాడమీలో విద్యార్థులు..



బాగ్ అంబర్‌పేటలో కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి



గోల్నాకలో కార్పొరేటర్ దూసరి లావణ్యా శ్రీనివాస్‌గౌడ్



గాంధీనగర్‌లో మహాత్మాయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



బాకారంలో పూజల్లో బీఆర్‌ఎస్ నాయకుడు నగేశ్‌ముదిరాజ్..

21న కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



మాట్లాడుతున్న దాసు సురేశ్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఈ నెల 21న ట్యాంక్‌బండ్‌పై జల దృశ్యం వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని నిర్వహించనున్నామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేశ్ తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పటికీ నేతన్నల ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదన్నారు. ఇప్పటికీ తెలంగాణలో దొరల పాలనే సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సభలో తొలి, మలి దశ ఉద్యమకారులతో పాటు బాపూజీ సహచరులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజ్యాధికార సమితి నాయకులు బోనం ఊర్మిల, బండారు పద్మావతి, గోషిక స్వప్న, దానకర్ణచారి, మారెపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కుల గణన వెంటనే చేపట్టాలి



మహాసభలో అభివాదం చేస్తున్న నాయకులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దేశవ్యాప్తంగా కుల గణనను వెంటనే చేపట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన్ ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర రెండో మహాసభలను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు ప్రవేంద్ర ప్రతాప్‌సింగ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. ఈవీఎంలు రద్దు చేయకుండా ఎన్నికల నిర్వహణ వల్ల అగ్రవర్ణాల పార్టీలు మాత్రమే తిరిగి అధికారంలోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను జెండాలు మోసే కార్యకర్తలు, ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నారే తప్ప రాజకీయాల్లో వారికి తగిన ప్రాధాన్యత కల్పించడం లేదన్నారు. బహుజన ముక్తి పార్టీ తెలంగాణ అధ్యక్షుడు అంసోలు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు దాస్‌రామ్‌నాయక్, నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మన్ వీజీఆర్ నారగోని, వివిధ సంఘాల నాయకులు ముక్తి మహ్మద్, చామకూర రాజు, ప్రభాకర్, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

షోయబుల్లాఖాన్‌కు ఘన నివాళి



కాచిగూడ: తెలంగాణ సాయుధ పోరాట అమర వీరుల స్మరణలో భాగంగా హైదరాబాద్ జిల్లా సీపీఐ కార్యదర్శి ఛాయాదేవి అధ్యక్షతన కాచిగూడ, లింగంపల్లి చౌరస్తాలో శనివారం షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నరసింహ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనా, భూస్వాములు ప్రజలపై కొనసాగిస్తున్న దౌర్జన్యాలకు వ్యతిరేకిస్తూ వార్తలు ప్రచురించడమే కాకుండా విశ్లేషణాత్మకమైన వ్యాసాలు రాశారని అన్నారు. కాచిగూడలో షోయబుల్లాఖాన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, అలాగే తెలంగాణ ప్రెస్ అకాడమీకి ఆయన పేరు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్, స్టాలిన్, బీ వెంకటేశం, చందునాయక్, నెర్లకంటి శ్రీకాంత్, ఉమర్‌ఖాన్, శ్రీనివాస్, కొమురవెల్లి బుబు, ఆరుట్ల రాజ్‌కుమార్, జెరిపోతుల కుమార్, మహమూద్, కిషన్, చైతన్య, కల్యాణ్, అనిల్, ఉస్మానియా యూనివర్సిటీ, లెనిన్, అశ్విన్ పాల్గొన్నారు.

'హరివిల్లు సంపుటి' ఆవిష్కరణ

చిక్కడపల్లి: తెలుగు గజల్ కు ఎంతో ప్రాముఖ్యత ఉందని ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం త్యాగరాయగాన సభలోని కళా దీక్షితులు కళా వేదికపై కల్యాణి కల్చరల్ అసోసియేషన్ నిర్వహణలో నోరి రఘురామమూర్తి రచించిన హరివిల్లు గజల్ సంపుటి ఆవిష్కరణ కార్యక్రమానికి రాజధాని ఫైల్స్ నిర్మాత కె.రవిశంకర్ హాజరై హరివిల్లు సంపుటిని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక అంశాలు క్లుప్తంగా, అర్థవంతంగా గజల్ లో చెప్పారని అన్నారు. రచయిత రఘురామమూర్తి సంపుటిని లాంఛనంగా కవి భిక్కికృష్ణకు అంకితం ఇచ్చారు. అనంతరం బిక్కీ కృష్ణ మాట్లాడుతూ హరివిల్లులో ప్రతి గజల్స్ ఇంద్రధనస్సులోని రంగుల వలే వెలుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో గజల్ కవి శ్రీనివాస్ గజల్ ఫౌండేషన్ అధ్యక్షులు విజయలక్ష్మి పండిట్ కవి జల్ది విద్యాధరరావు, విడి రాజగోపాల్, వాసిరెడ్డి మల్లీశ్వరి, రాధకుసుమ, హేమ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షం

ముషీరాబాద్: బాపూజీనగర్ శనివారం రాత్రి వర్షం కురిసింది. ఉప్పలమ్మ ఆలయ సమీపంలోని రాములమ్మ ఇంటిపై చెట్టు కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్థానిక డివిజన్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, బీజేపీ ముషీరాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కంచికుమార్‌ముదిరాజ్‌లు జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసి కూలిన చెట్టును తొలగించారు.

నేడు గణపతి హోమం

నల్లకుంట: న్యూ నల్లకుంట బ్రాహ్మణ హాస్టల్ వీధిలోని దత్తపీఠం వద్ద ఏర్పాటు చేసిన మండపం వద్ద ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15న ఉదయం 5.30 గంటలకు గణపతి హోమం నిర్వహించనున్నట్లు ప్రతినిధి సీహెచ్. సాయి మోహన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. హోమం అనంతరం మధ్యాహ్నం 12.30గంటలకు అన్నదానం ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన

నల్లకుంట: భారత ప్రభుత్వం, సీబీఎస్ఈ ఆదేశాల మేరకు నల్లకుంట తిలక్‌నగర్‌లోని విద్యా సెకండరీ పాఠశాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా, స్వచ్ఛత పక్వాడపై శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ప్రిన్సిపాల్ ఆర్తి జయరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ తీశారు. అలాగే చిన్నారులకు ఆయా అంశాలపై వ్యాస రచన పోటీలు, చర్చాగోష్టి క్యాక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ఆర్తి జయరాం మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి వారిలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



కాచిగూడ: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణకు ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధ్యక్షతన మంత్రుల కమిటీని ఏర్పాటు చేయడంపై దళిత బహుజన పార్టీ భగ్గుమన్నది. నారాయణగూడలోని పార్టీ జాతీయ కార్యాలయం నుంచి నేతలు ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం వరకు శనివారం ర్యాలీ తీశారు. ప్రధాని, సీఎం, వర్గీకరణ కమిటీ మంత్రుల చిత్రపటాలను దహనం చేశారు. దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వీఎల్ రాజు, ఆర్‌పీఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.అశోక్, గవ్వల శ్రీకాంత్, సీహెచ్ రోజా లీలీ, బూపల్లి హేమలత తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ఫిజియోసిస్ట్ డాక్టర్ రవిసిన్హా

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: ఆధునిక సమాజంలో ప్రతిఒక్కరికీ సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలని ఫిజియోసిస్ట్ డాక్టర్ రవిసిన్హా, ఎస్ఎస్ గ్రూప్స్ కోఆర్డినేటర్ డాక్టర్ విరంచి అన్నారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎస్ గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు సైన్స్ గురించి వివరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచంలో దేశాలు సైన్స్‌పై ప్రత్యేక అవగాహన పెంచుకుని అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నాయన్నారు. మన దేశం వెనుకబాటుకు కారణం ప్రస్తుత ప్రభుత్వాలు చేయుతనివ్వకపోవడమే మండిపడ్డారు. కార్యక్రమంలో జియాలజిస్ట్ శ్రీనివాస్, సుధాకర్, భార్గవ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.